RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 17 మే 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## తెలంగాణలో మూడు రోజుల్లో వర్షాలు

- 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు
- తెలంగాణకు వర్ష సూచన
- శని, ఆదివారాల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయన్న ఐఎండీ
- ఈనెల 26న రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందన్న వాతావరణశాఖ



హైదరాబాద్

రాగల మూడు రోజుల్లో రాష్ట్రంలో ఒకటి లేదా రెండు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ, రేపు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురుస్తాయని వాతావరణశాఖ అధికారి ధర్మరాజు తెలిపారు. ఆ ప్రాంతాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, నారాయణపేట్?లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రానున్న రెండు, మూడు రోజుల్లో పలుచోట్ల గరిష్ఠ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ఐఎండీ అధికారి - మిగతా3లో



## డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

- ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం: ప్రధాని మోదీ
- ది హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ

# దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది



- పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే
- పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సమర్థనీయం కాదన్న రేవంత్‌రెడ్డి
- ఇంధన ధరల పెంపు వల్ల అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావమని వ్యాఖ్య
- మోదీ ప్రభుత్వ నిర్ణయం వల్ల నిత్యావసరాల ధరలకు రెక్కలు
- మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైంది

హైదరాబాద్

పెట్రోల్, డీజిల్ ధరల పెంపు సామాన్యుల పాలిట పిడుగుపాటులా మారిందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యావసర ధరలు పెరుగుతాయని, అనేక రంగాలపై వ్యతిరేక ప్రభావం పడుతుందన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మోదీ సర్కార్ అసమర్థ పాలన, అనాలోచిత విధానాలతో దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయని, యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలిందని - మిగతా3లో

## ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలి

- లేకుంటే మోదీ బాధ్యత వహించాలి
- 'నీట్' లీకేజీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- బీజేపీ, ఆర్ఎస్ఎస్ కలిసి భారత విద్యా వ్యవస్థను నాశనం చేశాయి
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తక్షణమే బర్తరఫ్ చేయాలి



## జూన్ 15 నుంచి తెలంగాణలో ఎస్ఐఆర్ ప్రక్రియ

- సీఈవో సుదర్శన్‌రెడ్డి
- వచ్చే నెల 15 నుంచి రాష్ట్రంలో ఎస్ఐఆర్ ప్రక్రియ మొదలవుతుందన్న సీఈవో సుదర్శన్ రెడ్డి
- జూన్ 25 నుంచి జులై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని వెల్లడి



హైదరాబాద్

ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగబోతున్నారు. వచ్చే 15 నుంచి ప్రారంభమయ్యే సర్ ప్రక్రియ వివరాలను ఆయన హైదరాబాద్‌లో వెల్లడించారు. - మిగతా3లో



## సీబీఎస్ఈ కీలక నిర్ణయం 9, 10 తరగతుల్లో మూడు భాషల విధానం

- సీబీఎస్ఈలో 2026 జులై 1 నుంచి కొత్త నిబంధనలు అమలు
- త్రిభాషా విధానాన్ని ప్రవేశపెట్టిన సీబీఎస్ఈ
- 10వ తరగతికి మాత్రం మినహాయింపు ఇచ్చిన బోర్డు
- మూడు భాషల్లో రెండు భారతీయ భాషలు ఉండాలని నిబంధన

# కేబినెట్ రీ లోడింగ్ టెన్షన్

- ముఖ్యమంత్రి తన కేబినెట్‌ను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు
- కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, పనితీరు ఆధారంగా మంత్రుల శాఖలను మార్చడం లేదా కొందరిని తప్పించడం వంటి కఠిన నిర్ణయాలు హైకమాండ్ తీసుకోబోతోందని తెలుస్తోంది
- దీంతో రాష్ట్ర మంత్రుల్లో ఒకరకమైన అభద్రతా భావం, ఉత్కంఠ నెలకొన్నాయి
- ప్రభుత్వ పనితీరును పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో అధిష్టానం ఇప్పటికే మంత్రులందరి ప్రగతి నివేదికలను తెప్పించుకున్నట్లు సమాచారం
- కొన్ని శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉండటం వల్ల పాలనాపరమైన జాప్యం జరుగుతోందన్న విమర్శలను చెరిపివేసేందుకు పూర్తి స్థాయి క్యాబినెట్ దిశగా అడుగులు పడుతున్నాయి



హైదరాబాద్

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి కళ్లు సచివాలయం వైపే ఉన్నాయి. ప్రభుత్వం కొలువుదీరి రెండున్నర ఏళ్లు పూర్తయిన తరుణంలో, ముఖ్యమంత్రి తన కేబినెట్‌ను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కేవలం ఖాళీలను భర్తీ చేయడమే కాకుండా, పనితీరు ఆధారంగా మంత్రుల శాఖలను మార్చడం లేదా కొందరిని తప్పించడం వంటి కఠిన నిర్ణయాలు హైకమాండ్ తీసుకోబోతోందని తెలుస్తోంది. దీంతో రాష్ట్ర మంత్రుల్లో ఒకరకమైన అభద్రతా భావం, ఉత్కంఠ నెలకొన్నాయి. ప్రభుత్వ పనితీరును పరుగులు పెట్టించాలనే లక్ష్యంతో అధిష్టానం ఇప్పటికే మంత్రులందరి ప్రగతి నివేదికలను తెప్పించుకున్నట్లు సమాచారం. ముఖ్యంగా - మిగతా3లో



## బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ

- స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా
- బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు జారీ
- భగీరథ్‌తో టచ్‌లో ఉన్నవారిపై పోలీసుల నిఘా
- భగీరథ్ స్నేహితులు, బంధువుల ఇళ్లపై నిఘా

హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన కేంద్ర మంత్రి కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసులో పోలీసుల దర్యాప్తు వేగవంతం చేశారు. పరారీలో ఉన్న బండి భగీరథ్ కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అతను దేశం దాటి పోకుండా లుక్ అవుట్ నోటీసులు - మిగతా3లో

## పోలీసుల ఎదుట లొంగిపోయిన బండి భగీరథ్

- పోలీసులకు అప్పగించాం: బండి సంజయ్
- బండి భగీరథ్‌ను అరెస్ట్ చేశాం: సీపీ

## చరిత్రలో ఉంటారో లేదో పాక్ నిర్ణయించుకోవాలి



- దాయాది దేశానికి భారత ఆర్మీ చీఫ్ స్ట్రాంగ్ వార్నింగ్
- అమాయక పర్యటకులపై పహల్గాంలో గతేడాది ఉగ్రదాడి
- ఈ క్రమంలో పాక్‌కు ఆపరేషన్ సిందూర్‌తో ధీటుగా బదులిచ్చిన ఇండియా

## బొద్దింకల్లా మారిన నిరుద్యోగులు



- తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన సీజేఐ
- ఓ కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలపై దుమారం
- వాటిపై వివరణ ఇచ్చిన సీజేఐ
- తన వ్యాఖ్యలను వక్రీకరించారని వెల్లడి

మహాన్ న్యూస్

# కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్.

**మ హన్ న్యూస్ మే 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** ఈరోజు మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జీలు అదేవిధంగా ఎస్ ఎస్ ఏ సంఘటన సృజన అభియాన్ కార్యక్రమములో భాగంగా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు నియమితులైన కోఆర్డినేటర్లకు ఈరోజు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయకర్త కూన శ్రీశైలం గౌడ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీని సంస్థ గతంగా బలోపితం చేయడానికి తీసుకోవలసిన అంశాలు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సూచించారు అదేవిధంగా సర్ ఓటర్ జాబితా సవరణ నియోజకవర్గ పరిధిలోని కోఆర్డినేటర్ కార్యకర్తలను సమన్వయ పరిస్థితి ఓటర్ల తొలగింపు జరగకుండా చూడాలని తెలిపారు... అనంతరం కరీం కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలో వారి స్థితిగతులపై స్థానిక ఎమ్మెల్యేలు నియోజకవర్గ ఇన్చార్జిల్లో అదే విధంగా కోఆర్డినేటర్లు తో వివరాలు తెలుసుకొని







పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలను వారికి సూచించారు అదేవిధంగా వివిధ అసెంబ్లీ నియోజకవర్గంలో పంటలు మొక్కజొన్న వారి ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రియాశీలకంగా పనిచేయాలని తెలియపరిచారు పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గంలో బూతు 11 ఏజెంట్స్, బిఎల్ఎ ప్రక్రియను వేగవంతం చేసి జాబితాను తొందరగా పి సి తెలియజేశారు అనంతరము తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ సెక్రెటరీ సచిన్ సావన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారు నిర్వహించిన జూమ్ కాల్ కాన్ఫ రెన్సులో నాయకులందరూ కలిసి పాల్గొన్నారు అనంతరము కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్జి ఇన్చార్జీలు కోఆర్డినేటర్లు పార్లమెంట్ ఇన్చార్జిగా నియమితులైన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు సత్యం మేడిపల్లి, కవంపల్లి సత్యనారాయణ నియోజకవర్గం ఇన్చార్జీలు ఓడి తల ప్రణవ్ కేకే మహేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అంజన్ కుమార్ అదేవిధంగా నియోజకవర్గం కోఆర్డినేటర్లు బొమ్మ శ్రీరామ్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి రెడ్డి సౌజన్య గౌడ్ దూడెం వెంకటరమణ ఫక్రుద్దీన్ రాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్ మనోహర్ లో జరిగిన చేనేతల రోడ్ మ్యాప్ 2028 లో పాల్గొన్న కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ మనోహర్ లో జరిగిన చేనేతల రోడ్ మ్యాప్ 20 28 లో పాల్గొన్న కర్నాటి మనోహర్ మరియు ఈ యొక్క కార్యక్రమం మాజీ ఐఏఎస్ ఇంటిలక్చువల్ ఫోరం అధ్యక్షులు గౌరవ టి చిరంజీవులు గారి యొక్క ఆధ్వర్యంలో జరిగినటువంటి ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులు మాజీ ఎమ్మెల్యే మాజీ చీఫ్ విప్ ప్రస్తుత మినరల్ బోర్డ్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ ఈరవత్రి అనిల్ గారు వీరితో పాటు మాజీ శాసనసభ్యులు ప్రస్తుత టీఆర్ఎస్ ఎమ్మెల్సీ అన్న ఎల్ రమణ గారు వీరితో పాటు మాజీ శాసనసభ్యులు పెద్దలు 8 పదుల వయసులో కూడా మన సమాజం కోసం మన నేత కోసం మన చేనేత కోసం చేయూతనిస్తూ అన్న వన్నాల శ్రీరాములు గారు మరియు వీరితోపాటు అఖిల భారతీయ అన్నసత్రాల మార్గదర్శకులు మా బావగారు చిలువేరు కాశీనాథ్ గారు మరియు యాదగిరిగుట్ట అఖిల భారతీయ పద్మశాలి అన్న సత్రం అధ్యక్షుడు నా తమ్ముడు కత్తుల సుదర్శన్ మరియు తెలంగాణ పద్మశాలి మహిళ అధ్యక్షురాలు శ్రీమతి గుంటక రూప గారు మరియు నా తమ్ముడు మాజీ జడ్పిటిసి కర్నాటి శ్రీనివాస్ గారు మరియు మరొక్క తమ్ముడు డాక్టర్ కర్నాటి శ్రీనివాస్ వివిధ ప్రాంతాల నుండి వివిధ జిల్లాల నుండి వివిధ మండలాల నుండి విచ్చేసిన నా పద్మశాలి సమాజం నా నేత సమాజం నా చేనేత సమాజం మరియు తెలంగాణ చేనేత చైర్పర్సన్ గూడూరు శ్రీనివాస్ గారు మరియు చాలామంది మిగతా ప్రాంతాల నుండి విచ్చేసిన పద్మశాలి సామాజిక వర్గానికి చెందినటువంటి నాయకులు చేనేత నాయకులు నేత నాయకులు వీరందరూ కూడా పాల్గొన్నటువంటి ఈ యొక్క కార్యక్రమంలో అందరూ కూడా మూకుమ్మడిగా పెద్దలు గౌరవ మాజీ ఐఏఎస్ చిరంజీవి గారికి అందరి మద్దతు వారికే తెలియజేయడం జరిగింది మరియు చిరంజీవి గారి అధ్యక్షతన చిరంజీవులు గారి యొక్క సారథ్యంలో నడుస్తున్నటువంటి బీసీఐఎఫ్ చైర్పర్సన్ అన్నగారి యొక్క ఆధ్వర్యంలో అందరం కూడా మీ యొక్క అడుగుజాడల్లో మీయొక్క సూచనలతో మీ యొక్క సలహాలతో అక్కడికి వచ్చిన వారందరూ కూడా వారి యొక్క సారథ్యంలోనే ఈ యొక్క కార్యక్రమం నడవాలని ఇక ముందు కూడా నేత వర్గాల కోసం చేనేత వర్గాల కోసం బీసీల నాయకత్వం కోసం బీసీల రాజకీయ పార్టీ కోసం అన్నగారి ఆధ్వర్యంలో మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో అందరం కూడా నడుస్తామని నడవబోతామని నడిచి వెళతామని ముక్తకంఠంతో మూకుమ్మడితో అక్కడికి విచ్చేసిన వారందరూ కూడా అన్నగారి నాయకత్వాన్ని బలపరుస్తూ అన్నగారికి అందరూ స్వాగతం పలికి కరచాల ధ్వనులతో చప్పట్లతో ఈలలతో అన్నగారిని అందరు కూడా వారి నాయకత్వాన్ని కోరడం జరిగింది, మరియు వీరందరికీ స్వాగతం పలుకుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం నియోజకవర్గ ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పెద్దలు 1. వన్నాల



శ్రీరాములు గారు మాజీ శాసనసభ్యులు 2. గుజ్జ సత్యం జాతీయ బీసీ సంఘం వైస్ చైర్పర్సన్ 3. వనం శాంతి కుమార్ 4. భాషా బత్తిని రాజేశం 5. కర్నాటి మనోహర్ 6. ఎల్బీనగర్ దసరా మేల వ్యవస్థాపకుడు వేముల రాము నేత 7. బొమ్మ రఘురాం నేత 8. కటకం నర్సింగరావు 9. గడ్డం వెంకన్న 10. చోళ రాజేశ్వర్ 11. జల్లా నరేందర్ వీరందరూ కూడా పాల్గొన్నటువంటి యొక్క కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినటువంటి నిర్వాహకులు చెన్న శ్రీకాంత్ మరియు, లింగేష్ యాదవ్ చిరంజీవి గారి టీం అందరికీ అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం, మరియు పెద్దలు పాశికంటి లక్ష్మీనరసయ్య గారు వీరు అందరూ పాల్గొనడం జరిగింది, మరియు తమ్ముడు అవ్వరు వేణు ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమకారుడు పాల్గొన్నారు

## పెట్రోల్ పెరుగుదల సందర్భమున ఆటో ట్రాలీని తాడుతో లాగుతూ వినుత నిరసన తెలిపి, మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన జగదీర్ గుట్ట సిపిఐ నాయకులు.

**మ హన్ న్యూస్ మే 16 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.** జగదీర్ గుట్ట.... కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ పైన సుమారుగా మూడు రూపాయలు చొప్పున పెంచడాని వినుత నిరసన చేస్తూ నేడు సిపిఐ కుత్బుల్లాపూర్ మండల సమితి ఆధ్వర్యంలో జగదీర్



గుట్ట కార్యాలయము నుండి ఆటో ట్రాలీని తాడుతో లాగుతూ వినుత నిరసన తెలియజేసి అనంతరము జగదీరిగుట్ట చివరి బస్ స్టాప్ వద్ద మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యేసు రత్నం మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి దూరదృష్ట లేకపోవడం వలన నేడు దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని గత పది సంవత్సరాల నుండి బ్యారెల్ ధరలు తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకుండా పెట్రోల్ కంపెనీలకు లాభాలు ఆరతించి నేడు రెండు నెలల్లోనే నష్టాల పేరుతో పెట్రోల్ డీజిల్ ధరలను పెంచడం తుగ్లక్ చర్యా అని వెంటనే పెంచిన ధరలను తగ్గించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరడం జరిగింది అమెరికా ట్రంప్ ఒత్తిడికి తల వంగి మోడీ రష్యా నుండి చమురు కనుగొలను తగ్గించడం వల్లే ఈ సమస్య ప్రధాన కారణమని మోడీ తన స్నేహితుడైన ఆ దానిని రక్షించడానికి దేశ విదేశాంగ విధానాన్ని దౌత్య నీతి ట్రంప్ కు దానోసమై దేశ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో చమురు బారెల్ ధర బిజెపి ప్రభుత్వంతో పోల్చుకుంటే ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ హయంలో పెట్రోల్ డీజిల్ ధరలు తక్కువ ఉండేదని కానీ బిజెపి ప్రజల కోసం చేస్తున్నానని చెప్పి పెట్రోల్ డీజిల్ ధరలను 100 రెట్లు పెంచడం వెనకాల మోడీ బిజెపికి ప్రజల కోసం కాకుండా కార్పొరేటర్ల కోసమే పనిచేస్తున్నట్లు స్పష్టంగా కనిపిస్తుందని ప్రజలు తిరుగుబాటు చేయకుండా మతము జై శ్రీరామ్ పేరుతో చేసే రాజకీయాలు ఎల్లప్పుడూ పనిచేయవని అదే శ్రీరామ్ పేరుతో తోటి ప్రభుత్వము నష్టాలను భరించి ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి నాయకత్వం వహించగా ఇందులో హరినాథరావు రాములు సదానందం ప్రవీణ్ బాబు సహదేవరెడ్డి శ్రీనివాస్ చారి రవి ముసలయ్య, భూమా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ ఆర్ సి చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య కు శ్రద్ధాంజలి ఘటించిన కర్నాటి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** గౌరవనీయులు హైకోర్టు మాజీ న్యాయమూర్తులు తెలంగాణ తొలి హెచ్ఆర్సీ చైర్మన్ జస్టిస్ జి చంద్రయ్య గారి మరణం చాలా బాధాకరం నేటి ఉదయం వారు తుది శ్వాస విడిచారు అని తెలిసి దిబ్బంతి వ్యక్తపరుస్తా ఉన్నాను శ్రద్ధాంజలి ఘటిస్తూ ఉన్నాను నివాళు లర్పిస్తా ఉన్నాను మరియు మీ యొక్క సేవలు మరువలేనివి ఎందుకనగా తెలంగాణ తొలి రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి యొక్క ప్రభుత్వంలో మీరు చైర్మన్గా బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలకు అట్టడుగు వర్గాలకు ఆదివాసీలకు





అందరికీ కూడా మీ యొక్క న్యాయ సలహాలు ఇచ్చి అందరికీ ఉచితంగా న్యాయ సేవలు అందించిన జస్టిస్ చంద్రయ్య గారు మీయొక్క మరణం తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఉభయ రాష్ట్రాలకు మరియు భారతదేశానికి మీరు చేసిన సేవలు మరువలేనివి మరియు మీరు ఏ లోకంలో ఉన్న మీ యొక్క ఆత్మ శాంతించాలని ఆ భగవంతుని వేడుకుంటూ మరియు మీ కుటుంబ సభ్యులకు ఆ యొక్క భగవంతుడు ఆత్మస్థైర్యాన్నిచ్చి ధైర్య సాహసాలతో ముందుకు నడిపించాలని అలాగే మీ భార్య బిడ్డలకు ఆ భగవంతుని యొక్క ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఉండాలని మీయొక్క కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్నిచ్చి ముందుకు నడిపించాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్

## గ్రామ సర్పంచులకు వినతి పత్రం అందించిన ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్.




మహన్ న్యూస్ మే ( 13) నిర్మల్ జిల్లా కుబీర్ మండల్.కుబీర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు తమ గ్రామంలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు జూనియర్ కళాశాలలో చేర్పించడానికి కృషి చేయాలని కోరుతూ గ్రామ సర్పంచులకు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు వినతి పత్రం అందజేశారు. ఎంపీసీ. బైపీసీ సి ఈ సి. హెచ్ ఈ సి. గ్రూపులు . జూనియర్ కళాశాలలో ఉచిత ప్రవేశము. ఉచిత పుస్తకాలు . స్కాలర్ షిప్ సౌకర్యం. బస్ పాస్ సౌకర్యం. వచ్చే విద్య సంవత్సరంలో మధ్యాహ్న భోజనం అమలు. నాణ్యమైన విద్య వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ. సైన్స్ విద్యార్థులకు ల్యాబ్ సౌకర్యం. డిజిటల్ బోర్డులు. విశాల గదులు. జిల్లా స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్న ఏకైక కళాశాల అన్నారు. వినతిపత్రం అందించిన వారిలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యాపకులు పాల్గొన్నారు


## సుఖ్ దేవ్ తాపర్ జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ సుక్కు దేవ్ థాపర్ గారి జయంతి భారత స్వాతంత్ర సమరయోధుడు ఉద్యమకారుడు సుకుదేవ్ థాపర్ గారి జననము, 15,5,1907, ఆ రోజున జన్మించినారు మరియు వీరి యొక్క మరణము, 23,3,1931, ఆ రోజున మరణించినాడు భారత స్వాతంత్ర సమరయోధుడు ఉద్యమకారుడు ఇతడు భగత్ సింగ్ రాజు గురుల సహచరునిగా ప్రసిద్ధి 1928లో లాలా లజపతిరాయ్ మరణానికి కారణం అయినా బ్రిటిష్ ప్రభుత్వం పై పగ తీర్చుకోవడానికి ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీస్ అధికారి జెపి సాండర్స్ సహా హతమార్చినందుకు 1931 మార్చి 23న ఉరి తీయబడ్డాడు జననం 1907 మార్చి 15న ప్లేస్ సుగర్ ఉద్యాన రాష్ట్రంలో జన్మించినాడు వీరి మరణం 1931 మార్చి 31న లాహోర్ పంజాబ్ పాకిస్తాన్ వీరి యొక్క పార్టీ హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం అసోసియేషన్ ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం ఈ ముగ్గురు విప్లవకారులు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులను 1931 మార్చి 23న లాహోర్ సెంట్రల్ జైలు లో సాయంత్రం ఏడు గంటల 33 నిమిషములకు ఉరి తీశారు అప్పటికి నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరిశిక్ష అమలు జరపడం జరిగేది కాదు వారి మృతదేహాలను రహస్యంగా జైలు వెనుక గోడలను పగులగొట్టి తీసుకెళ్లి సట్లెస్ నది తీరాన హుస్సేన్ వాలా అనే ఊరిలో దాహం చేసినారు మృతదేహాలను చూసిన ప్రజలలో అలజడి ఎదుర్కోకుండా ఇలా చేశారు హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికం అసోసియేషన్ అనే సంస్థలకు ముఖ్య నాయకుడు లాహోర్ నేషనల్ కాలేజీలో భారత పురాతన జన్య తత్వాన్ని అధ్యయం చేయడానికి ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని స్టడీ సర్కిల్ ను ప్రారంభించాడు తన సహచరుడు అయిన భగత్ సింగ్ రామచంద్ర భగవతి చరణ్ తోహరాలతో కలిసి లాహోరులో నవజీవన్ భారత సభ ప్రారంభించాడు దేశ స్వాతంత్రానికి యువతను ఉత్తేజితులను చేయడం ప్రజలలో హేతువాదాన్ని పెంపొందించడం మతవైశ్యాలను నిరోధించడం అంటరానితనాన్ని అరికట్టడంతో సంస్థ ఆశయాలు రాయ ప్రసాదు బిస్మిల్ చంద్ర శేఖరు ఆజాద్ ప్రభావం సుకుదేవుపై బలంగా ఉంది ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో పాల్గొన్నారు సుఖ దేవుని ఉరి తీయడానికి ముందు అతను మహాత్మా గాంధీ కి ఒక లేఖ వ్రాశాడు బ్రిటిష్ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో పేర్కొన్న సుకుదేవ్ విమర్శించాడు సుఖదేవ్ మరణశిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ లోహరా ఇచ్చాడు అయితే సుఖదేవ్ స్వయంగా నేరాన్ని అంగీకరించాడు అని లోహార్ చెప్పాడు నేడు వీరి యొక్క జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు నివాళు లర్పిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి

## ఘనంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు





**చేవెళ్ల, మే16,( మహాన్ న్యూస్ ):** చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య జన్మదిన వేడుకలు శనివారం చేవెళ్ల పట్టణంలోని కేజిఆర్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి కేక్ కట్ చేసి పూలమాలలతో ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా గుర్తింపు పొందిన ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతా వెంకట్ రెడ్డి శైలజ ఆ ఆగిరెడ్డి ప్రతాప్ రెడ్డి శ్రీనివాస్ చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# బాలికల రక్షణకు ఫోక్సో చట్టం ధర్మకవచం

:నీలాజ్యోతి(ఫ్యామిలీ మోటివేటర్/పొయట్ జర్నలిస్ట్/ఇంటర్నేషనల్
వైశ్య ఫెడరేషన్ డివిజనల్ సెక్రటరీ/తెలంగాణ).

**హైదరాబాద్ శనివారం మే 16:** సమాజంలో రోజు రోజుకు పెరుగుతున్న బాలలపై లైంగిక నేరాలు ప్రతి మనసును కలచివేస్తున్న వేళ,పిల్లల రక్షణ కోసం రూపొందిన "పోక్సో చట్టం" (గూజూరూ"చాఫ్) పై ఫ్యామిలీ మోటివేటర్,పొయట్ జర్నలిస్ట్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ డివిజనల్ సెక్రటరీ నీలాజ్యోతి తన భావోద్వేగ స్పందనను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "పిల్లల కన్నీరు దేశ భవిష్యత్తుపై పడే నల్ల మచ్చ.ఆ మచ్చను తుడిచేందుకు పోక్సో చట్టం ఒక రక్షణ కవచం."అని పేర్కొన్నారు.2012వ సంవత్సరం నుంచి అమలులోకి వచ్చిన "ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్స్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోక్సో) యాక్ట్ " బాలికలపై జరిగే,జరుగుతున్న లైంగిక దాడులు,వేధింపులు,ఆన్‌లైన్ దుర్వినియోగాలు వంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా రూపొందించబడిన చట్టమని ఫ్యామిలీ మోటివేటర్,పొయట్ జర్నలిస్ట్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ డివిజనల్ సెక్రటరీ నీలాజ్యోతి వివరించారు.18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి బాలబాలికలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని తెలిపారు.పోక్సో చట్టం కేవలం నేరస్తులకు శిక్ష విధించే చట్టం మాత్రమే కాదు పిల్లల మనసులను,భవిష్యత్తును కాపాడే సామాజిక బాధ్యత అని అన్నారు.చట్టం పుస్తకాలలో ఉండటం మాత్రమే సరిపోదు అని ప్రతి ఇంట్లోను అవగాహనగా కల్పించాలని అని అన్నారు.

పోక్సో చట్టంలోని ముఖ్య అంశాలు: పిల్లలపై లైంగిక వేధింపులకు కఠిన శిక్షలు,బాలల గోప్యతకు ప్రత్యేక రక్షణ ప్రత్యేక న్యాయకోర్టుల ద్వారా వేగవంతమైన విచారణ పిల్లలకు భయరహిత వాతావరణంలో స్టేట్‌మెంట్ నమోదు ఆన్‌లైన్ లైంగిక వేధింపులపై కూడా చర్యలు కల్పించే వాటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. పిల్లలకు "గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్" గురించి చిన్న వయసులోనే అవగాహన కల్పించడం అత్యంత అవసరం.తల్లిదండ్రులు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడాలి.అంతేకాకుండా పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించాలని సూచించారు.చిన్న పాపలపై పాశవికత్వం చూపేవాడు మనిషి కాదు అని మానవత్వానికి మచ్చ అని తీవ్రంగా స్పందించారు.సమాజంలో మహిళల,బాలికల భద్రతపై అవగాహన మరింత పెరగాలని,ప్రతి ఒక్కరికి చట్టాలపై కనీస జ్ఞానం కలిగి ఉండాలని పొయట్ జర్నలిస్ట్,ఫ్యామిలీ మోటివేటర్ నీలాజ్యోతి పిలుపునిచ్చారు.బాల్యం దేవుడిచ్చిన పవిత్ర భాగ్యం.బాల్యం ను కన్నీటి రాగంగా మార్చనివ్వకండి.ప్రతి చిన్నారిని సురక్షితంగా ఉండే సమాజమే నిజమైన నాగరిక భారతం.అలాగే ప్రతి చిన్నారి చిరునవ్వు కోసం ప్రతి ఒక్కరి మనసులో బాధ్యత వెలగాలని ఆమె అన్నారు.పిల్లలు,మహిళల భవిష్యత్తును రక్షించేందుకు కేంద్ర,రాష్ట్రాలు ప్రత్యేకంగా బ్రహ్మాస్త్రం ను రూపొందించాలి.చట్టాలను మరింత కఠినతరం చేసి పోలీస్ వ్యవస్థను మరింత బాధ్యతగా ప్రతిక్షణం,అనుక్షణం డేగ కన్నులతో పర్యవేక్షణ చేసేలా న్యాయస్థానంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ



చూపాలని,బాలికలకు,మహిళలకు రక్షణ నిలయంగా బాధ్యతగా వ్యవహించేలా చూడాలని ఒక మాతృమూర్తిగా,ఒక మహిళగా,పొయెట్ జర్నలిస్ట్, ఫ్యామిలీ మోటివేటర్,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ డివిజనల్ సెక్రటరీ నీలాజ్యోతి తమ మనోభావాలను తెలిపారు.

# తెలంగాణలో మూడు రోజుల్లో వర్షాలు

-**మొదటిపేజీ తరువాయి**

ధర్మరాజు తెలిపారు. 26న కేరళం తీరాన్ని తాకనున్న రుతుపవనాలు : ఈ నెల 26వ తేదీన నైరుతి రుతుపవనాలు అండమాన్ నికోబార్ దీవుల మీదుగా కేరళం తీరాన్ని తాకుతాయని, అక్కడి నుంచి నాలుగైదు రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశిస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి ధర్మరాజు తెలిపారు. ఇవాళ ఆగ్నేయ అరేబియన్ సముద్రంలో కొన్ని ప్రాంతాలు, నైరుతి బంగాళాఖాతంలోని చాలా ప్రాంతాలు అండమాన్ నికోబార్ దీవులలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించినట్లుగా వెల్లడించారు.

నైరుతి బంగాళాఖాతం ప్రాంతంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం బలహీనపడుతుందని దీనికి అనుబంధంగా ఉన్న చక్రవాత ఆవర్తనం సగటు సముద్రమట్టం నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తువరకు కొనసాగుతుందని ఐఎండీ తెలిపింది. హైదర్షబాద్?లో పగటి పూట ఉష్ణతీవ్రత పెరుగుదలతో పాటు రాత్రిపూట నమోదయ్యే కనిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా సుమారు 30 డిగ్రీల వరకు నమోదవుతున్నాయని పేర్కొంది. దీనివల్ల అసౌకర్యమైన వాతావరణ పరిస్థితి, వేడిమి వాతావరణం, ఉక్కపోత లాంటి పరిస్థితి ఉంటుందని వివరించారు. ఎక్కువ జనసాంద్రత కలిగినటువంటి హైదరాబాద్‌లో పగటి ఉష్ణోగ్ర తలు పెరుగుతున్నాయని తెలిపారు. ఆదిలాబాద్, మెదక్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని చెప్పారు.

**నెల చివరలో వడగాలులు వీచే అవకాశం**

ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లుగా వాతావరణ అధికారి ధర్మరాజు వెల్లడించారు. మహబూబ్‌నగర్, గద్వాల, నారాయణపేట జిల్లాల్లో 41-44 డిగ్రీలు, మిగతా జిల్లాల్లో 40 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లుగా తెలిపారు. నెలాఖరుకి



ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో పాటు వడగాల్పులు వీస్తాయని వివరించారు. వడదెబ్బ నుంచి కాపాడుకునేందుకు ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

ఎండతీవ్రత ఎక్కువగా ఉదయం 11 గంటల తర్వాత, 4 గంటల వరకు కొనసాగుతుందని కనుక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఉమ్మడి ఆదిలాబాద్?, ఆసిఫాబాద్?, నిర్మల్, నిజామాబాద్, మెదక్?లలో అధిక ఉష్ణతీవ్రతలు కొనసాగుతాయని ఐఎండీ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత స్వల్పంగా పెరిగే అవకాశం ఉందన్నారు. వీటికి సంబంధించి ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా వడదెబ్బకు గురికాకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. "రాష్ట్రంలో ఒకటి రెండు జిల్లాల్లో ఇవాళ, రేపు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పలుచోట్ల కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజులలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు క్రమేపి రెండు నుంచి మూడు డిగ్రీలు పెరుగుతాయని అంచనాలున్నాయి. శని, ఆదివారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో రుములు మెరుపులతో పాటు 30 నుంచి 40 కి.మి. వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈనెల 26 నాటికి రుతుపవనాలు కేరళం తీరాన్ని తాకే అవకాశం ఉంది"

# కేబినెట్ రీ లోడింగ్ టెన్షన్...

-**మొదటిపేజీ తరువాయి**

కీలకమైన రెవెన్యూ, హోం, విద్యుత్ వంటి శాఖల పనితీరుపై మిశ్రమ స్పందన వస్తోంది. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని తగ్గించడానికి, ఎన్నికల హామీల అమలులో వేగం పెంచడానికి సమర్థులైన వారికి కీలక బాధ్యతలు అప్పగించాలని సీఎం భావిస్తున్నారు. కొన్ని శాఖలు ఇప్పటికీ ముఖ్యమంత్రి వద్దే ఉండటం వల్ల పాలనాపరమైన జాప్యం జరుగుతోందన్న విమర్శలను చెరిపివేసేందుకు పూర్తి స్థాయి క్యాబినెట్ దిశగా అడుగులు పడుతున్నాయి.ఈ పునర్వ్యవస్థీకరణ వార్త సీనియర్ మంత్రులను కలవరపెడుతోంది. తాము గత 30 నెలలుగా ఒక శాఖపై పట్టు సాధించి, క్షేత్రస్థాయిలో యంత్రాంగాన్ని గాడిలో పెట్టామని, ఇప్పుడు శాఖ మార్చితే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి వస్తుందని కొందరు సీనియర్లు వాదిస్తున్నారు. తమ శాఖలను మార్చవద్దని ఇప్పటికే అధిష్టానానికి, ముఖ్యమంత్రికి మొరపెట్టుకున్నట్లు సమాచారం. మరోవైపు, ప్రస్తుతం ప్రాధాన్యత లేని శాఖల్లో ఉన్న మంత్రులు మాత్రం తమకు ఈసారైనా మెరుగైన బాధ్యతలు దక్కుతాయని ఆశగా ఉన్నారు. ముఖ్యంగాయాక్టివ్‌గా ఉంటూ పార్టీ వాయిస్‌ను బలంగా వినిపిస్తున్న వారికి ప్రమోషన్ దక్కే అవకాశం కనిపిస్తోంది.ఈ ప్రక్షాళనలో కేవలం పనితీరు మాత్రమే కాకుండా రాజకీయ, సామాజిక సమీకరణాలు కీలక పాత్ర పోషించనున్నాయి. ప్రస్తుతం ఉన్న ఖాళీలను భర్తీ చేసే క్రమంలో సామాజిక



సమతుల్యతను పాటించాల్సి ఉంటుంది. ఏఐసిసి ఇచ్చే లీకులు, కార్యకర్తల ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే తుది జాబితా ఉంటుందని స్పష్టమవుతోంది. పనితీరు ఆశించిన స్థాయిలో లేని మంత్రులకు పదవీ గండం పొంచి ఉందనే ప్రచారం వారిలో నిద్రలేకుండా చేస్తోంది.మొత్తానికి తెలంగాణ కేబినెట్ విస్తరణ లేదా పునర్వ్యవస్థీకరణ అనేది కేవలం అడ్మినిస్ట్రేటివ్ మార్పు మాత్రమే కాదు, ఇది రాబోయే ఎన్నికలకు పార్టీని సిద్ధం చేసే ఒక వ్యూహాత్మక చర్య. ఒకవైపు పదవులు ఊడతాయనే వణుకు, మరోవైపు కొత్త శాఖలు దక్కుతాయనే ఆశల మధ్య తెలంగాణ రాజకీయం ఇప్పుడు వెయిట్ అండ్ వాచ్ మోడ్‌లోకి వెళ్లిపోయింది. హైకమాండ్ తీసుకునే నిర్ణయం ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయాన్ని ఏ విధంగా మారుస్తుందో వేచి చూడాలి.

## ఆకస్మిక తనిఖీ నిర్వహించిన బైంసా ఏఎస్పీ పి. సాయి కిరణ్



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్, శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం, 16 మార్చి**
నిర్మల్ జిల్లా తానూరు మండల పోలీస్ స్టేషన్ లో ఈ రోజు భైంసా ఏఎస్పీ పి. సాయికిరణ్, గారు ఆకస్మికంగా తానూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందితో సమావేశమై, స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మరియు సక్రమంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే స్టేషన్ రికార్డులు, యూఐ కేసులను పరిశీలించి, విధి నిర్వహణలో కఠినంగా మరియు సమర్థవంతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలో పోలీస్ స్టేషన్ పనితీరు, రికార్డు నిర్వహణ మరియు కేసుల పురోగతిపై ఏఎస్పీ పి. సాయి కిరణ్ గారు సమీక్ష నిర్వహించారు.

## భాజపా నాయకుల ముందస్తు అరెస్ట్




**జగిత్యాల జిల్లా స్టాపర్ మహన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ : భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం కోసం స్థలం కేటాయించాలని ఈరోజు నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వగా రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో ఉన్న కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి మరియు నాయకులను ముందస్తు అరెస్ట్ చేసి కథలాపూర్ పోలీస్ స్టేషన్ కి తరలించడాన్ని భాజపా మండల అధ్యక్షుడు మారుతి తీవ్రంగా కండించారు అయన మాట్లాడుతూ ఈ చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంటే బీజేపీ ఎప్పుడు ముందుండి ప్రజల పక్షనా ఉంటుందని స్పష్టం చేశారు, ప్రజల కోసం పోరాడే బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సిగ్గు చేటని అయన అన్నారు.

## మీడియా స్రోకింగ్ పాయింట్స్...



"సత్యమేవ జయతే" మా అబ్బాయి బండి భగీరథ్ పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో చట్టంపైనున్న గౌరవంతో ఈరోజు అడ్వోకేట్ల ద్వారా పోలీసుల విచారణ కోసం అప్పగించాను. లినేను ఇంతకు ముందే చెప్పిన. చట్టం ముందు నా బిడ్డైనా, సామాన్యుడైనా సమానమే. అందరం చట్టానికి లోబడి ఉండాల్సిందే. మా అబ్బాయి ఏ తప్పు చేయలేదని పదేపదే చెబుతున్నాడు. వాస్తవానికి ఫిర్యాదు రాగానే ఆయనను స్టేషన్ లో అప్పగిద్దామనుకున్నా లాయర్లను సంప్రదించి మా వద్ద ఉన్న ఆధారాలను వారి ముందుంచాడు వాటిని చూసి కేసు కొట్టేస్తారని, బెయిల్ తప్పకుండా వస్తుందని లాయర్లు చెప్పారు. అందుకే కొంత జాప్యం జరిగింది ఈరోజు కూడా బెయిల్ వస్తుందనే లాయర్లు చెబుతున్నారు అయితే ఇంకా జాప్యం చేయడం సరికాదనే ఉద్దేశంతో నేను మా అబ్బాయిని తీసుకొచ్చి పోలీసులకు లాయర్ల ద్వారా విచారణ కోసం అప్పగించాను న్యాయ వ్యవస్థపై సంపూర్ణమైన నమ్మకముంది సోమవారం నాడు కోర్టు ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉన్నప్పటికీ న్యాయ వ్యవస్థపై ఉన్న గౌరవంతో ఇంకా ఆలస్యం కావొద్దనే ఉద్దేశంతో మా అబ్బాయిని విచారణకు పంపించాను
-కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

## కథలాపూర్ మండల కేంద్రంలో వైద్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ అవగాహన ర్యాలీ

వైద్యాధికారిణి సింధుజ



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండల కేంద్రంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరం నివారణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమల బెడద తగ్గుతుందని దోమల వల్లే డెంగ్యూ వ్యాపిస్తుందని అధికారులు తెలిపారు ఈ సందర్భంగా వైద్యాధికారిని సింధుజ మాట్లాడుతూ డెంగ్యూ అవగాహన ర్యాలీ అనేది సమాజంలో డెంగ్యూ జ్వరం వ్యాప్తిని అరికట్టడానికి దోమల నిర్మూలనపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వ ఆరోగ్య శాఖలు నిర్వహించే ఒక ముఖ్యమైన కార్యక్రమము అన్నారు ప్రతి సంవత్సరం మే 16న జాతీయ డెంగ్యూ దినోత్సవం ర్యాలీలను నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమం లో పీహెచ్సీ నుండి బస్టాండ్ వరకు అవగాహన ర్యాలిని తీశారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని సింధుజ సీహెచ్వో వేణుగోపాల్ రాజన్న వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

# పెంచిన పెట్రోల్,డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి.

దుబ్బాకలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం.



**మహాన్ న్యూస్,దుబ్బాక, మే 16:** కేంద్ర బీజేపీ ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ సిఎన్ జీ ధరలు పెంచడాన్నీ వ్యతిరేకిస్తూ సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది.అనంతరం సిపిఎం పార్టీ సిద్ధిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్ మాట్లాడుతూ 5 రాష్ట్రాల ఎన్నికలు పూర్తి అయిన వెంటనే దేశ ప్రజలను మోసం చేస్తూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పెట్రోలు,డీజిల్ మూడు రూపాయలు సిఎన్జి రెండు రూపాయలు ధరలు పెంచి దేశ ప్రజానీకం పై మోయలేని భారాలు మోపిందని విమర్శించారు.ప్రజలు పెరుగుతున్న ధరలు,నిరుద్యోగం,వేతనాలు పెరగలేని సందర్భాలలో ప్రజలకు ఆర్థికంగా మేలు చేయకుండా పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు.అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగాయనే సాకుతో పెట్రోల్,డీజిల్,సిఎన్జి ధరలు పెంచడం సరైనది కాదని విమర్శించారు.గత కొన్ని సంవత్సరాలుగా అంతర్జాతీయంగా క్రూడాయిల్ బ్యారెల్ ధరలు 40 డాలర్లకు పడిపోయిన సందర్భాలలో కూడా పెట్రోల్,డీజిల్ ధరలు ఒక్క రూపాయి కూడా తగ్గించకుండా ఆయిల్ కంపెనీ యజమానులు మరియు కేంద్ర ప్రభుత్వం లాభాలను ఆర్జించిందని విమర్శించారు.గత 12 సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్,డీజిల్ పైన సుమారు 40 లక్షల కోట్ల రూపాయల సేజ్ వసూలు చేసిందని ప్రస్తుతం అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరిగిన సందర్భంలో గతంలో ప్రజల నుంచి వసూలు చేసిన సెజ్ నుండి సబ్సిడీలు ఇవ్వకుండా ధరలు పెంచడం దుర్మార్గం అన్నారు.సిఎన్జి ధరలు పెంచడం వల్ల ఆటో డ్రైవర్లు రావణా రంగ కార్మికులందరూ ఇబ్బందులకు గురవుతారని పరోక్షంగా పేద ప్రజలపై బారాలు పడతాయని విమర్శించారు.పెట్రోల్,డీజిల్ ధరలు పెంచడం వలన రవాణా బారాలతో పాటు నిత్యవసర వస్తువులు,వ్యవసాయ అవసరాల పైన తీవ్రంగా ధరలు పెరిగి మొత్తం దేశ ఆర్థిక వ్యవస్థ పైనే పెను ప్రభావం చూపుతోందని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేపడతామని కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎండి సాదిక్,ఎండి సాజిద్ ,కంపే ఎల్లయ్య,శ్రీనివాస్, కృష్ణహరి,మల్లేశం,రవికుమార్, స్వామి ,బత్తుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలి

మున్సిపల్ చైర్మన్ కు సిపిఎం పార్టీ వినతి



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 16:** :పేద ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా స్వంత ఇంటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిజమైన అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా, రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే కేటాయించాలని ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఎన్ రాజు పట్టణ కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్నారు నిరుపేద ప్రజలకు ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే కేటాయించాలని వారు విజ్ఞప్తిచేశారు అదేవిధంగా పట్టణంలో అనేకమంది పేద ప్రజల సంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఇబ్బందికర పరిస్థితులు జీవనం కొనసాగిస్తున్నారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిజమైన వారిని గుర్తించి పాదదర్శంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నారని వారు ఉన్నారు ? రెండో విడత అర్హుల జాబితాను వెంటనే ప్రకటించాలి ? ఇండ్ల కేటాయింపులో అవినీతి, ఆలస్యం నివారించాలి? నిరాశ్రయ పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలి ? ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి "ఇల్లు ప్రతి పేద కుటుంబానికి హక్కు --- దానిని వెంటనే అమలు చేయాలి!" ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు లక్ష్మి కావాలి రాజు మహమ్మద్ బాబు పారిజాత మీనాజీ బేగం లలిత శ్రీలత అంజమ్మ అంగోత్ లక్ష్మి శ్రీకాంత్ ముఖిత్ సంతోష తదితరులు పాల్గొన్నారు.

## పల్సి గ్రామ పంచాయతీ నిధుల విడ్రా పై ఉప సర్పంచ్ మండల సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు.



**మహన్ న్యూస్ మే ( 16) నిర్మల్ జిల్లా. కుబీర్ మండల్ పల్సి గ్రామ ఉప సర్పంచ్** గజ్జరం శనివారం నాడు మెంబర్లతో కలిసి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరింటెండెంట్ కు వినతిపత్రం అందజేశారు. శుక్రవారం నాడు సర్పంచ్ 15 వ ఆర్థిక సంఘం నిధుల విడ్రా పై ఉప సర్పంచ్ సంతకం చేయడం లేదని ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఉప సర్పంచ్ గజ్జరం వార్డ్ మెంబర్లు మాట్లాడుతూ పల్సి గ్రామం పంచాయతీ కి సంబంధించిన 15 వ ఆర్థిక సంఘం డబ్బులు. గ్రామపంచాయతీ అకౌంట్లో జమ కావడం జరిగినది. 15 వ ఆర్థిక సంఘం డబ్బుల గ్రామపంచాయతీ అకౌంట్లో జమ అయినా గురించి వార్డ్ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా. బాడీ మీటింగ్ నిర్వహించకుండా పాత ఫైల్స్ నోట్ పైనన్ డబ్బులు విడ్రా చేద్దామని ఒత్తిళ్లు తెస్తున్నారని . గ్రామ అభివృద్ధి కోసం వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్ కృషి చేస్తామని.15వ ఆర్థిక సంఘం నిధుల విడ్రా గురించి గ్రామపంచాయతీ కార్యాలయంలో వార్డు మెంబర్లతో మీటింగ్ నిర్వహించి నిధుల వివరాలు వివరించాలని. గ్రామ పంచాయితీ నిధుల విడ్రా కోసం సంతకం పెట్టనందున నాపై కుట్ర చేస్తున్నారని ఆరోపిస్తూ వినతి పత్రంలో పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ముందుకెళ్తున్నామని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఎప్పుడు కూడా అడ్డుకోమని అన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఉప సర్పంచ్ వార్డ మెంబర్లు పాల్గొన్నారు

## మహేశ్వరం పరిధిలో వ్యక్తి అదృశ్యం

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 16**



మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎప్పలపల్లి రవీందర్ రెడ్డి (53) అనే వ్యక్తి కనిపించకుండా పోయినట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం, మహేశ్వరం గ్రామానికి చెందిన రవీందర్ రెడ్డి గత కొంతకాలంగా మనస్థాపానికి గురై ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల లి10.05.2026 సాయంత్రం సుమారు 5:00 గంటల ప్రాంతంలోలి రవీందర్ రెడ్డి ఇంటి నుంచి బయటకు వెళ్లారు. రాత్రి 10:00 గంటలైనా ఆయన తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అనంతరం ఆయన మొబైల్ ఫోన్‌కు కాల్ చేయగా, ఫోన్ ఇంట్లోనే మరిచిపోయి వెళ్లినట్లు గుర్తించారు. ఆ రోజంతా బంధువులు, స్నేహితుల ఇళ్లలో మరియు చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఆయన ఆచూకీ లభించలేదు. దీంతో గురువారం (14.05.2026) రవీందర్ రెడ్డి కుమారుడు ఎప్పలపల్లి ఉదయ్ రెడ్డి (26) మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన వ్యక్తి గుర్తులు:లి పేరు: ఎప్పలపల్లి రవీందర్ రెడ్డి వయస్సు: 53 సంవత్సరాలు లి వృత్తి: వ్యవసాయం లి ఎత్తు: 5.6 అడుగులు రూపురేఖలు: తెల్లని రంగులి భాష: తెలుగు మాట్లాడగలరు దుస్తులు: చొక్కా మరియు ప్యాంటు విజ్ఞప్తి: పై గుర్తులు గల వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే లేదా సమాచారం తెలిసినా వెంటనే కింది నంబర్లకు సమాచారం ఇవ్వాలని మహేశ్వరం పోలీసులు కోరుతున్నారు. సంప్రదించవలసిన నంబర్లు: ఫిర్యాదుదారుడు ఉదయ్ రెడ్డి: 9885770881 మహేశ్వరం8712662684 ఇన్స్పెక్టర్: 8712662368 ఎస్ఐ: 8712662404

## బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

: దేప భాస్కర్ రెడ్డి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 16** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన ఆర్కే పురం డివిజన్ సరూర్ నగర్ డివిజన్ మీర్ పేట్ వాస్తవ్యులు మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ కెఎల్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ని కలిసిన మహంకాల్-1 డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు! ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో మహంకాల్-1 పరిధిలో వీరికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరయ్యాయి. ప్రభుత్వ వైఫల్యం వల్ల హైకోర్టులో కేసు ఉండటం వల్ల వీరు ఇళ్లలోకి ప్రవేశించలేకపోయారు. ప్రజా పాలన ప్రభుత్వంలో 2025లో కోర్టు తుది తీర్పు వెలువరించింది. అనంతరం అధికారులు చేపట్టిన రీ-ఎంక్వైరీలో... మొత్తం లబ్ధిదారుల నుండి అర్హులైన 141 మందిని గుర్తిస్తూ జిల్లా కలెక్టర్ మరియు హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గారికి నివేదికలు అందడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఇళ్ల కేటాయింపులో ఆలస్యం జరుగుతోందని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. లబ్ధిదారుల సమస్యను సావధానంగా విన్న దేప భాస్కర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అర్హులైన 141 మంది పేద కుటుంబాలకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాన్ని వెంటనే నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి, అలాగే మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి, ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరలోనే లబ్ధిదారులందరికీ గృహప్రవేశం కల్పించేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని ఆయన లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మహంకాల్-1 పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ లబ్ధిదారులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శని దేవుని దర్శనం కొరకు పోటెత్తిన భక్తులు



**నిర్మల్ జిల్లా, మహాన్ న్యూస్ శ్రీనివాస్ ముధోల్ నియోజకవర్గం 16** మార్చి నిర్మల్ జిల్లా తానూరు మండలం జవలా బి గ్రామంలో వెలసిన శని దేవునికి ఈ రోజు విశేష పూజలు నిర్వహించిన జవలా బి గ్రామస్థులు. అమావాస్య శనివారం రోజు శని దేవుని దినోత్సవం కావడంతో పూజారి ఈశ్వర్ వార్లే గారు విశేష పూజలు నిర్వహించడం జరిగింది. జవలా బి గ్రామస్థులు మరియు చుట్టుపక్కలా గ్రామాల ప్రజలు అలాగే మహారాష్ట్ర కు ఆనుకొని ఉండటంతో మహారాష్ట్ర ప్రజలు శని దేవుని దర్శనం కొరకు రావడం జరిగింది. శని దేవుని కి నువ్వుల నూనె మరియు నవ ధాన్యలతో శని దేవుణ్ణి భక్తి శ్రద్ధలతో పూజించడం జరిగింది.


## సీఎం రిలీఫ్ ఫండ్-ఆరోగ్యశ్రీతో పేదలకు ఊరట.

దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.



**మహాన్ న్యూస్,దుబ్బాక, మే 16:** అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మండలానికి సంబంధించిన రూ.3,07,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తోందని తెలిపారు.పేదల ఆరోగ్య రక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కృషి చేస్తోందని పేర్కొన్నారు.దేశంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని,అదే విధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నబోయిన చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాల్ యాదవ్, ఉప సర్పంచు రామగల్ల స్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతురి సుమలత, మలక్ మల్లేశం, రైతు విభాగం జిల్లా నాయకులు రెడ్డిపల్లి నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పోతారం రాజు, ఉత్తం నరేష్, బండారి ఆశా గౌడ్, ఎండి హైమద్, పాతూరి ప్రదీప్ రెడ్డి, పంజా మహేందర్, తిప్పనబోయిన స్వామి, కూతురి సుమన్, పాపని శ్రీధర్ గౌడ్, జీడిపల్లి రాములు, వడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆయి లి వెంకన్న గౌడ్ 48వ వార్షికోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ మీ అన్న కర్నాటి




**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు 48వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నా తమ్ముడు బీసీ బిడ్డ గీత బిడ్డ గౌడ బిడ్డ తెలంగాణ రాష్ట్ర గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ మరియు తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ బీసీల కోసం బీసీల వాటాల కోసం బీసీలకు చట్టసభలలో వాటాల కోసం 42% రిజర్వేషన్ కోసం గౌరవనీయులు మాజీ ఐఏఎస్ చిరంజీవి గారి ఆధ్వర్యంలో బీసీ ఇంటిలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు అన్న చిరంజీవులు గారి యొక్క ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరముల నుండి నేను నాతో పాటు నా తమ్ముడు వెంకన్న గౌడ్ మరియు బాలగోని బాలరాజు గౌడ్ గారి యొక్క ఆధ్వర్యంలో బీసీ పొలిటికల్ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ గారి యొక్క ఆధ్వర్యంలో చిరంజీవి గారి ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరముల నుండి నేను నాతో పాటు నా తమ్ముడు ఆయిల్ ఎంకన్న గౌడ్ ఎక్కడ బీసీల సమావేశాలు ఉన్నచో అక్కడ వాలిపోయే మీ అన్న కర్నాటి మనోహర్ నాతోపాటు వెంకన్న గౌడ్ మేము అందరం కూడా ఒక టీం గా ఒక క్రికెట్ జట్టుగా ప్రెస్ క్లబ్లో అందరం కూడా తరచూ కలుసుకొని అక్కడ బీసీల కోసం బీసీల బాగోవుల కోసం బీసీల వాటాల కోసం బీసీలకు చట్టసభలలో 42% రిజర్వేషన్ల కోసం అహర్నిశలు కృషి చేస్తూ 24/7 సేవలందిస్తున్న నా తమ్ముడు వెంకన్న గౌడ్ గారికి నేడు నీవు 48వ వార్షికోత్సవం జరుపుకుంటున్న నా నా తమ్ముడు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి, మరియు చిరంజీవి గారి జట్టులో బాలగోని బాలరాజ్ గౌడ్ జట్టులో ఒకరు నేత ఒకరు గీత నేత గీత ము కలిస్తే తెలంగాణ మనది తెలంగాణలో ఉన్నటువంటి ఎమ్మెల్యే స్థానాలు మనవి అని సంతోషం వ్యక్తపరుస్తా ఉన్నాను తమ్మి మరొక్కసారి నీ యొక్క పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అన్న కర్నాటి మనోహర్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551